# కార్మిక భజనావళి

…సంగప్పగారి

సంపాదకులు :—

స్వామి

నారాయణానంద.

వెల. అ 1

NATIONAL ARCHIVES OF INDIA

భేదములు గల దేశము ప్రత్యక్షనరకమునకు పట్టుగొమ్మ కార్మికులు, కర్షకులు ఎల్లరు ఒక్కచోటచేరి ఒక్క గొంతుకతో తమదేశమాత సంస్మరణము జేయగలుగుదు రేని ధన్యులు. ఈభజనావళి పొత్తములోని గీతములు మానవుని స్వాతంత్రి వికాసమునకు సహాకారముగ నున్నందున అందరును చదివి ప్రతిదినము వానిని పఠించుచుండుట లోకశ్రేయస్కరముగ నుండునని మా నమ్మకము.

ఈచిన్నిపొత్తము మామిత్రుడగు కీర్తిశేషులైన ఉప్పు పెద్ద నాగసంగప్పగారి జ్ఞాపకార్థమై ప్రచురింపబడినది. నాగసంగప్ప తన యౌవ్వనదశలోనే అకాలమరణము వాతబడినను ఆయనయొక్క విజ్ఞానము ఆదర్శనములు, శాశ్వతములైనవి. నాగసంగప్పగారి హృదయమున నవీన స్వాంతంత్ర్య ధర్మములుదీపితములై నప్పుడు డెల్లను, యుత్సాహము, దేశధర్మమునిరతి, తన స్వదేశాభిరతియు, తద్ధర్మనిర్వహణము ప్రశంసాపాత్రలై యువకులకెల్లరకును మార్గదర్శకమైనది. వారు బ్రతికి

యున్నప్పుడు నంద్యాలలోని యువకజీవితము కడు నుత్సాహవంతముగ నుండెడిది వారు నంద్యాల యువజన సమితికి కార్యదర్శిగా నుండి తన ధర్మమును చక్కగా నెరవేర్చి తన 32-వ యేట 1934 సం॥ర జూన్ 31-వ తేదీన కాలధర్మము నొందిరి. నాగసంగప్పగారు పవిత్రమగు తన భౌతిక దేహమును వీడినను వారి ఆత్మ సంతతము దేశోద్ధరణమునకై ప్రయత్నించుచునే యుండును గాన, పరమాత్మ ఆయునకు ఆత్మశాంతి నొసగి వారి యాశయములు నెరవేర్చుగాత.

" మాతృ పూజా ధ్యాన తత్పర
మతి బవిత్రి స్నాతు డవునై
విశ్వ మందిర పుణ్య భూమికి
వెడలి రావోయి "

---

# మా జండా.

౧ ఎగరాలి ఎగరాలి మా ఎర్రజెండా।
అదురు బెదురూ లేక అడ్డెద్దియును లేక ।ఎగరాలి॥

౨ సామ్రాజ్యవాదంబు సమసిపోవంగ
ధనికవాదంబింక దగ్ధమైపోవ ॥ఎగరాలి॥

3 కార్మికుల్ కర్షకుల్ కరము కరమూగల్పి
జైమనకు జైయంచు జేజేలుకొట్టంగ
ఎగరాలి ఎగరాలి మా ఎర్రజెండా (ప్రభ)

# కార్మిక సోదరా!

౧ కూలోణ్ని సేవంచు గొందిగొందియునూ
ఏలతిరుగుతావోయి కూలిసోదరుడా॥

౨ భాగ్యవంతులు నీకు పని కల్పించి
పోషించుటు త్రాడి పుడమిలో నేడు

౩ శల్యాగతుండవై చిక్కిపోవుచునూ
ఏటికీబొతుకని ఏడ్చు కార్మికుడా

౪ కూలివారలనెల్ల గుమిగూర్చినీవు
ఐక్యమొందగజెప్పు అందరికినపుడు॥

౫ ఒకదారిని మనము కలసిపోదాము
ఒక్కరొకరిని మనము ప్రేమించుదాము॥

౬ ప్రేమించి కష్టాల్ని తెల్పుకొందాము
తెల్పుకొని మనమెల్ల ధీరులౌదాము॥

౭ ధీరత్వమును బొంది దిటముగా మనము
కలసిపోదామప్డు కార్మికులమంచు॥

౮ కార్మికులకష్టాలు గట్టెక్కు వరకు
చీలిపోవక మనము చేరిఉందాము।
౯ చేరిఉండినమనకు శీఘ్రింబుగాను
చిక్కులన్నియుదీరు స్థిరము నావమ్మ ॥కూ॥ (ప్రథ)

## ఆర్తి

పేదవారలబట్టి పీడింపుచుండు లే-
తమయార్జనంబులకు తనువులర్పించు లే-
కానికార్యములందు, కాలంబుగడుపు లే-
ధనవంతులకు నెంతో గన, మోదమగుచుండా;
యింకెట్టుజీవించు - లేదారిగనరాదు....
కూడుగుడ్డాలేని కూలివారల మొరల్
వినలేమి, కనలేమి, బిరుదులేటికి మీకు ...
ధనవంతులైమీరు, ఘనపాటిలైమీరు,
గలిగియుండిన పంత గాలదన్నరిదేమి...
నిజమాడజగమెల్ల నిష్ఠురంబైపోయె

కల్లవాదంబులె యుల్లములరగజేసె
అయ్యో? అన్నమోయనువారి గన్నెత్తిజూడనీ-
వారేలభువిలోన వారేల - వారేల...
యింకెట్లుజీవించు టేలజీవించినను
కర్తవ్యమింకేది కర్తవ్యమింకేది-।

ఊరిటి సూర్యనారాయణరావు.

# దీనులు

మరచి పోకుము! మరచి పోకుము! బాసజేసిన బాలుఁడా
కూడు లేకను కూలివాండ్లు కుమిలిపోవుచునుండిరదిగో
చిక్కిపోయి చింతనొందుచు దిగులుచెందుచు నుండివారట
మ.... బా....

పిల్లలాజేరంగదీసియు తల్లులెందుకు ఏడ్చుచుండిరి
పిల్లలందరిముఖములెందుకు వాడిపోవుచునుండెజూడుము
మ.... బా....

కన్నతల్లులకండ్లనీరు కదువ లైపారంగజూచియు
భయముచేతను పిల్లలందరు తల్లులకౌగిండ్లజేరిరి
మ... బా....

తండ్రిదెచ్చిన జొన్నపిండి తల్లిరొట్టెగకాల్చియిచ్చిన
తండ్రిపిల్లలు తగవులాడగ తల్లిదుఃఖము నొందుచుండెర
మ... బా...

తల్లిదుఃఖము జూచిపిల్లలు తగవులాటను మానివేసియు
కండ్లనుండీనీరుకారగ కన్నతల్లిని జేరబోయిరి
మ... బా...

తల్లిపిల్లలు తిండిలేకను ధరనుప్రజలకు తెలిసిరాగా
ప్రాణముల గోల్పోయి రక్షాదు ప్రజలు హాః హాః
రవము సెప్పగ

మరచిపోకుము! మరచిపోకుము! బానజేసినబాలుడా

సి. హెచ్. పి. చౌదరి.

## —కూలిపాట. ....

౧ కూలిలందరు ఏకమైతే, కూటికేతరుగేమిరా
కూలివాండ్లలోనె బలమీ కాలమందుననుండెరా
కూలివాండ్లమైన మాకు కులము లెందుకు తెలుపరా
కూలివాండ్లమైన మనము కలసియుందము సోదరా;
అన్నా కూలీ లేకము కావలెరా॥

౨ కష్టపడి యీ మేడలన్ని కట్టినది మనమేకదా
కష్టపడి యీ ఫ్యాక్టరీలు కట్టివారలకిస్తిమి
కష్టజీవులమైన మనము గుడిసెలేక తియామెరా
కష్టపడి పనిజేయుచున్నను కడుపునింగుట లేదురా
॥అన్నా॥

3 ఎండవానల కోర్చిమనము కండలను కరగించియు
దండిగా రకరకములైన ధాన్యములపండిస్తిమి
పండినపంటంత సోమరిపోతులకు తెచ్చిస్తిమి
తిండిలేకను చెట్లుగుట్టల తిరుగుతూ మనముంటిమి
॥అన్నా॥

౪ మనము గుడ్డలు నేసియిస్తే వాళ్లుకట్టూచుండిరి
మనము యిండ్లు కట్టియిస్తే వాళ్లుకాపురముండిరి
మనము వండిస్తేను వంటను వాళ్లుతినుచూనుండిరి
మనము కష్టము చేయుచుంటే వాళ్లుసుఖముగనుండిరి
‖ అన్నా ‖

౫ మనము మానుజుల మున్నసంగితి మరచిపోయిరివారలు
మనము చేసిన కష్టమంతా మంటలో కలిపేసిరి
మనము మూర్ఖులమంచు పైగా మాటలెన్నో పల్కిరి
కనికరము సుంతైన లేకను కఠినముగ బాధించిరి ‖ అన్నా ‖

౬ ఒకడుఅన్నముతినుటయెందుకు ఒకడుమాడుటయెందుకు;
ఒకడు మేడలో యుండుటెందుకు
ఒకడు గుడిసెలో యెందుకు;
ఒకడు అధికారెందుకూ మరియొకడు దాసుండౌటెందుకు
ఒకడు యెక్కువయెందుకూ
యింకొకడు తక్కువ యెందుకు ‖ అన్నా ‖

౭ ధనముధాన్యము తరగనంతా దేశమందుననుండెరా
తినుటకున్నప్పటికి దానికి దూరమైపోయామురా
ధనికులే యీసంపదంతయు అనుభవించుచునుండిరి
తినుటకన్నములేని మనకు దానిలో హక్కుందిరా
॥ అన్నా ॥

౮ సమ్మెలోనే సొగసుయున్నది సూటిగాయోచించరా
సమ్మెజేస్తే కూలియెక్కువ చక్కగామనకొచ్చురా
సమ్మెయే మనసాహుకార్లకు సుత్తెదెబ్బగతగులురా
సమ్మెయేకూలీలకెల్లను చక్కని గురుమంత్రము
అన్నా కూలీలేకము కావలెరా॥

## — కూలీ! —

౧ మాంసహీనము నీశరీరము
మకిలినిండెను నీదు తనువున
రక్తహీనము నీదు ముఖమే
వ్యక్తపరచును నిన్ను — కూలీ

౨ ఆలు బిడ్డలు చెట్టుక్రిందను
అన్నమే లేకుండ మాడగ
నిర్దయుని యజమాని వేడగ
నీకు లాభము లేదు — కూలీ

౩ నీదు జీతమే నీకు యీయక
వాదులాడెడు స్వామియే నీ
కేడుగడయైనాడు, యింతటి
కీడుగల్గెనె మున్ను — కూలీ

౪ ధనపుమదమున కన్నుగానక
తన్నినాడోకా జీతమీయక
మంచిరోజులు రావె వానిని
మట్టుపెట్టంగా — కూలీ

౫ నీదుకష్టార్జితపు సొమ్మును
నీదుస్వామియె మ్రింగినాడా
కానిలేకల కాలమిట్లుల
గడచునా — కూలీ

౬ నిన్ను మానవు రీతిగా, నా
నిర్దయుడు ఈ జమానిచూడడు
రాజులై సుఖియించు రోజులు
రావోశో — కూలీ

౭ నీవు మః పివి శక్తిగల్గును
నీకు అందరితోటి పాటె
చింతజేసిన స్థితిని మార్చుట
చేతగాదేమీ — కూలీ

౮ సామ్యవాదము నీదుహక్కుల
చక్కగా రక్షించ గల్గును
చాలకాలము మాటలాడితి
సత్వరమె పొమ్మా — (పల్లవి)

# సమతా ధర్మము.

రామ రామ శ్రీరామా రామా-రామారఘురామా
తక్కెళ్లజగ్గని ధర్మబోధలు-తలపుననిలపండి

ఆదికాలమున అందరుజనులు_అన్నదమ్ములండి
నదులు వనంబులు నానావృక్షములు-నాల్గుసంద్రములును
కొండలు వండలు జలములు పొలములు-గుంటలుసెలయేళ్లు
కాయలు పండ్లు పాడిపంటలు-ఘనమయినాయిండ్లు
అంతరువులాభేదము లేక-అందరిసొమ్మండి
కుడవాగట్లా వొకరికిబెట్లా-కొదవేలేదండి
నానీభేదములేక లోకము-నడుస్తువుండేది
మనసులోపలాచీకుచింతలు-మందుకైన లేవు
తొత్తులదొరల భేదములేని-తోడుబంటులండి
అందలమెక్కే- మోసేభేదము_లసలేలేవండి
ధనికుల పేదల తారతమ్యముల్_తలలుచూవలేదు
అరుకువ ఆకలి బాధలక్పాను-అంకురించలేదు
ధనమునుగొల్చే దుష్టరోజులు_దాపరించలేదు
తిరిపెముకొరకై ధనికుల బీదలు_దేవురించలేదు
కూటికి గుడ్డకు గుడ్డికుంటులు-గోడుచెందలేదు
మాపులు రేపులు మలమల-మాడుచు మారలెండలేదు

భోగములొక్కట వస్తులొక్కట-పొందియుండలేదు
దొరలు మత్తులై నీచభోగముల-దొర్లుతుండలేదు
పాటుపడడమే పరువుతక్కువను-భ్రాంతిలోపడలేదు
రామరామ...
కృతయుగమందలి ధర్మములెల్ల-క్రిందుమీదుగాగ
పాపముతోటీ కలియుగమంత-పండిపోయెనండి
పాపధర్మములు లోకమంతట-పరిసిపోయెనండి
యెక్కడచూచిన ఆర్భాటములే-యెక్కడ ఘోషములె
యెక్కడజూచిన పోటీలండి-యెక్కడకలవరమె
సన్మార్గంబున జీవయాత్రలు-సలుపుటదుర్ఘటము
లోకమందున చక్రవర్తియై-లోభుడేలుచుండు
లోకములోని ద్రవ్యమంతయు-లోభులపరమయ్యె
అంతానాదే అంతానాదే-అందరుజనులండి
అంతానదే యనెడురోజులు-అంతరించెనండి
పరుగిడుకాకులు యిండ్లమీదుగా-పారవెలచునండి
మొగిలిచేయూ కాకులవైపు-విపరదుయిల్లాలు

నారాయణమ్మలు యిళ్లే యుంటు-నడుతురు యింటింట
యెవరోకొందరు అరువుకొందురు-యెల్లద్రవ్యములను
కోటికొక్కరై వున్నారండి-కోటీశ్వరులంటు
కుచేలు లందరు అయినారండి-కోట్లకొలదిగను
కోటీశ్వరులకు పిట్టిబిడ్డలూ-కోట్లకుకర్తలాట
మనమలెగాదూ మనంతరాలూ-మారుపాకులంట
అరువుజెప్పితె అడ్డిగకూలి-పనికిపాతికెంట
రామరామ శ్రీరామారామా రామారఘురామా
తక్కెళ్లజగ్గని ధర్మపన్నముల్-తలచి బ్రదుకరండి

ధనికులు బ్రారిలనిముఱుకొందురు-తలపరొకరిబాగు
చేతులవేళ్ల పనులుముట్టక-చెడి సోమరులయిరి
కాలిమీదన కాలువేసుకొని-కాలంబుచ్చేరు
భాగ్యవంతులకు బీదలెల్లరు-బానిసలయినారు
పొద్దుగూకులు చాకిరిచేస్తురు-బొక్కెడుకూటికిగా
యెంతచేసినా తృప్తిలేదయా-యజమానులకెల్ల
రోగంరాని నొప్పిరానీ-నాగాదప్పదయా

కూలికి విలువ గలదని మీరు-గట్టు తెలుసుకోండి
కూలికిదగిన విలువపుచ్చుకునే-కూలికిమరిపోండి
నీళ్లకూలికి వొప్పుకుంటిరా- నెనరుచెరుపుకోండు
పనివాండ్లందరు యేకమైతిరా-ప్రపంచమేమీాది
ఐకమత్యమే అన్నిపనులకు-ఆధారమునుండి
శ్రేణులుగట్టి సమ్మెగట్టితే-చెల్లునుమీామాట
కొట్టావద్దు తిట్టావద్దు-కోర్కెలునెరవేరు
అసహాయయోగము తరుణముచూచి-అవలంబించండి
దానికిమించిలిన మంత్రతంత్రములు-ధరలోలేవండి
శంకలుదక్కి మీారలెల్లరు-శపథముచేయుండి
సమతాధర్మం ప్రపంచమందున-స్థాపింతురుగాని
కృతయుగధర్మం లోకమంతటా-నుదుటబెట్టగలరు
శ్రీరామారామా రామా రఘురామా
తక్కెళ్లజగ్గని ధర్మబోధలు తలపుననిలుపండి
(మాలపల్లి)

# కడుపుమంట.

౧ కందిపప్పు కమ్మదనమూ
పూచబిళ్యాళ్ళపు తియ్యదనమూ;
పటపట యెముకల పగులాగొట్టి
పిండీపిండీ వాదువాళ్ళు
పండించిన నెత్తురు చుక్కల ఫలితంగాదా?

౨ కమ్మకమ్మనీ నేతిబొట్టులూ
తియ్యతియ్యనీ జున్ను పెరుగులు;
ముళ్ళముట్రిల, డొంకడొర్రిల
ఎండకు వానకు మోడి చిలికి
తిరిగి తిరిగి పశువుల మేపిన
నాదు కుఱ్ఱడి లేతకొవ్వూ
ముద్దల్ గావా?

3 మెత్తనిపరుపుల మేనులవాల్చి
ఈజీచైరులో బైఠాయించి

శాస్త్రచర్చలూ చేస్తూవుండు;
చల్లసగ లిలో సరసాలాడు
సరసులందరు పంచారించు;-
మేడలన్నీ నాదుయెముకల
గూడుల్ గావా?

౪ ‘దీనిబంధుడు వున్నాడంటూ’
‘పూర్వకర్మ ఫలితాలంటూ’
‘పెట్టనిరోజున పుట్టదంటూ’
దొంగధర్మపు వుచ్చులవన్నీ;
నాదుగుడిసె, చినిగినగోచీ;
గంజీనీళ్లు, కడుపుమంటా
కలిమేనంటూ కబుర్లుచెప్పే
కలిమీనాథుల కావరమంతా
కాలకుంటుందా? (ప్రభ.)

# గేయము.

౧ ఆకలిమంటను మలమలమాడే
అనాధులందరు లేవండోయ్!
హింసారతిని సహించగలేకా
ఈసడించినది ధర్మంబెల్లా
మంచిదినాలు రానున్నాయీ
మనకందరకును లేవండోయ్!
సాంప్రదాయములె కొంపదీసెనీ
సంకెళ్లనువే నెగురగొట్టగా
దాసత్వమును తరిమివేయుగా
దాసులందరును లేవండోయ్!
ఇంతకాలమూ అనామకులుగా
ఏమూలలనో మన్ననచియుంచిరి;
అంతర్జాతీయ పక్షమే
అశేషమానవకులమై పోవున్

ప్రధానముగునీ పోరాటములో
పాల్గొనవందరు లేవండోయ్!
2 నేలకు రైలుకు నిధులకు గనులకు
నేతలైనవారందర గనుడీ
వారిభోగమూ వారలదర్జా
వారియోగమూ వారలదర్పం
ఏ రెక్కల కష్టం భోకాదా!
ఈగతిమన కష్టార్జితమంతా
ఎవరోకొందరి భోగతృప్తికై
ఇనుపపెట్టెయల మూలుగుచున్నది
ఇప్పుడుదానిని తిరిగియిమ్మని
ఇందర మొకకై తొందరజేయుట
న్యాయముగామన కొచ్చేదెంతో
అదిరాబట్టుటకే సుమ్మండీ
3 కర్షక కార్మిక సంయోగించే
కష్టజీవులందరి కలయికయే

పాటుబడే మన యందరిపక్షము
మన దేశము ప్రజలముమనమే
పనికిదొంగలా వారికి యిచ్చుట
పని లేదండీ ప్రవేశింపగా
అబ్బబ్బా! మన రక్తమాంసముల
హరించి ఎందరు తెగబలిశారూ!
ప్రజల యశాంతికి కారణమగునీ
రక్తపిపాసుల పీడవదలితే
దేశమంతటను శాంతి తేజమే!
దిక్కు-దిక్కులను ఆనందమ్మే!
అంతర్జాతీయ పక్షమే
అశేషమానవ కులమైపోవుగ
ప్రధానమగునీ పోరాటములో
పాల్గొననందరు లేవండోయ్.

# భాగ్యవంతుల పెత్తనంబు.

౧ వద్దురా ! మనకొద్దురా !!
యిక
భాగ్యవంతుల పెత్తనంబు.
వద్దురా ....
బాధలెన్నో పెట్టి మనలను
బానిసలు జేసికొనియు
తృప్తిజెందక తిరుగుచున్న
తిరుగుబోతుల పెత్తనంబు
వద్దురా ....

౨ పాపభీతిని ఇంచుకంతయు
పడక వారలు సంతసముతో
కార్మిక బృందంబునంతను
కష్టపెట్టెడి పెత్తనంబు
వద్దురా ....

3 కష్టపడియు పొట్టనిండక
గణనజేసుక గ్రింజిత్రావ
మదముతలకూ ఎక్కెసనియు
మనల తిట్టెడి పెత్తనంబు
వద్దురా ....

4 కష్టపడకయె కడుపునిండా
కమ్మని పక్వాలు తినియు
మనలబాధా పెట్టు సోమరి
మందభాగ్యుల పెత్తనంబు
వద్దురా ...

పి.సి. చౌదరి.

# కలదో లేదో.

సర్వ సముడయ్యే సర్వేశుఁడంటే-
కొందరు కోట్లతో తులఁ తగ నేలా?
ఎందరో కూటికి కుందగ నేలా?
కరుణానిధియౌ పరమేశుఁడంటే-
క్రౌర్యము జగతిని ఏలగ నేలా?
శాంతము ధూళిని దొర్లగ నేలా?

ప్రేమమూర్తియౌ ప్రభుడొకడుంటే-
ద్వేషాలెన్నో పెరుగగ నేలా?
రక్తపుటేరులు పారగ నేలా?
దీనరక్షకుడు దేవుడెవుంటే-
దిక్కు-దిక్కునా దైన్యంబేలా?
తల్లిబిడ్డలకె ఎడబాటేలా?

సార్ల వెంకటేశ్వరరావు.

# దేవుడుంటే?

లోకాలెల్ల సృజించియు దయతో
సాకెడువాడొక దేవుండుంటే
సౌఖ్యములెల్లను కొందరకూ; అగ
చాట్లే కొందరి కమరుపనేలా?
నానా భంగుల నిరంతరంబును
దీనులబ్రోచెడి దేవుండుంటే
మానవ పశువులభంగి ధనాఢ్యులు
దీనులదోచుక సుఖపడు టేలా?
అనవరతంబును దిక్కులేని ప్రజ
గనుగొని బ్రోచే దేవుండుంటే
తినను కట్టుకొన లేక కోట్లప్రజ
దినదినమును పడి చావగనేలా?
ఆపన్న శరణ్యుండై యార్తుల
కాపదదీర్చే దేవుండుంటే

పాపము పుణ్యములేని ధనాఢ్యుల
    పరజనపీడన సాగుటలేలా?
దానము ధర్మములేనివారిపై
    దాడివెడలగల దేవుండుంటే
మానవుడొక మానవుడు అన్నమవి
    మాడిచచ్చినా భయపడడేలా?
ధర్మాధర్మ విచక్షణజేయుగ
    ధర్మబద్ధుడౌ దేవుండుంటే
ధర్మముగా చెమటోడ్చి బ్రదుకు ప్రజ
    దారిద్ర్యంబున మగ్గగనేలా?
అనుచితవర్తనులను దండింపగ
    ఘనుడనగాబడు దేవుండుంటే
మనుజుడు సోదరమనుజుని గొంతుక
    ధనమునకై తెగగోయుటలేలా?
ఏయేకడ నెపుడేమిజరుగునది
    ఎరుగగ గలిగిన దేవుండుంటే

25

మాయఅర్చకులు 'దేవుడిపేరును
మానోరని' ప్రజదోయుటలేలా?
ఆది అంతరహితుండై జగముల
కన్నిటికిని ఒకదేవుండుంటే
మాదేవుండని మీదేవుండని
మనుజులు పోరుట మాన్పడదేలా?
ఎల్లజగమ్ముల కేకైశ్వరుడై
వెలిగెడి దేవుండొకరుండుంటే
చిల్లరదేవుళ్లీ లోకమ్మును
చీకాకొనరుప మాన్పడదేలా?
అణువుమొదలుగా చరాచరంబుల
ఆత్మలన్నిటను దేవుండుంటే
మనుజుడు తనకై ప్రకృతిసర్వమును
మారణజేయుట మాన్పడదేలా?
సకలజీవులూ సుఖపడునట్లుగ
సంరక్షించెడి దేవుండుంటే

ఒకరిని దోచుక ఒకరు సుఖించుట
        ఒకనాడేనియు మాన్పడదేలా?
పాపము జేసిన నోపక దుష్టుల
        బట్టి శిక్షలిడు దేవుండుంటే
పాపములందే బ్రతికేవారికి
        ఆపదలైనా గూన్పడదేలా?
అనయము సత్కార్యాచరణాత్ముల
        పనిగొని బ్రోచే దేవుండుంటే
ఘనులగు సజ్జనులే నిరంతరంబును
        కష్టనష్టముల పాల్పడుటేలా?
అతని సృష్టిలో సకల ప్రాణులూ
        ఒకటేయనబడు దేవుండుంటే
మతమని గితమని మాయలుచేసే
        పతితుల నతగాడేమనడేలా?

జగములంతటా నిబిడీకృతుడై
భగవంతుండగు దేవుండుంటే
జగముపుట్టినది మొదలు యేరికిని
సాక్షాత్తుగా కనుపించడదేలా?

వాసిరెడ్డి నాగేశ్వరరావు. (పఠిభ)

మింగివేస్తున్నారు.

మ్రింగివేస్తున్నారు లెండోయి
లోకాలు కుమ్రింగిపోతున్నాయి రండోయి
కూడుగుడ్డాలేని కూలివారల మొరల్
వినకున్న కనకున్న వారేల వారేల॥
అన్నమోఅనువారి కన్నెత్తిచూడని
వారేల భువిలోన వారేల వారేల ॥మ్రింగి॥
మెలమెల్లదరిజేరి కలరూపుదాచేసి
కులుకుతూ తెలుపకే గోయితీస్తున్నారు
తెల్లకళ్లనువిప్పి చల్లచూపులుజూచి
కల్లమాటలతోటి పిల్లలనుబట్టేరు ॥మ్రింగి॥

పొగలలో మకలలో పొగిలిపొగిలిసరకు
పుట్టించి యిచ్చేది మనవంతా?
తొగరువాతెర సొగసు తొయ్యలులతో కులికి
విరగబడుచుండు టెంకొకరొంతా?
కూలిచాలక కడుపుమాడుతూ గుహాలలో
కుందుతూ కుళ్లడము మావంతా?
గాలిమేడలలోను కమ్మతావులలోను
గర్వముగభోగ మింకొకరొంతా?

క॥ సమత్వా, స్వతంత్రతా
సత్యములే పూర్ణస్వరాజ్య హార్మ్యంబునకున్
స్థిరమైన పునాదులు సూ
స్థిరముజీవులకందె స్వర్గసౌఖ్యములుగన్॥

NATIONAL ARCHIVES LIBRARY
No 2776
D 2.3.72
GOVT. OF INDIA

# కాంగ్రెసు బుక్ డిపో కర్నూలు.

| | |
|---|---|
| కాంగ్రెసు చరిత్రసంగ్రహము | 0-1-0 |
| జాతీయోద్యమము కర్నూలుజిల్లా | 0-1-0 |
| భగవద్గీత - జ్ఞానయోగము | 0-4-0 |
| ,, కర్మయోగము | 0-4-0 |
| ,, ధ్యానయోగము | 0-2-0 |
| జాతీయ భజనావళి | 0-6-0 |

ఈపుస్తకములు గ్రంథాలయములకు భజన సమాజములకు ఉచితముగా నివ్వబడును.

NATIONAL ARCHIVES OF INDIA

# PANDURANGA PRESS

FINE ART COLOUR PRINTERS
&
CARD-BOARD BOX MAKERS,

## NANDYAL.

BEST AND BEAUTIFUL BINDINGS, ALL SORTS OF WALL PAPERS

NEAT AND PROMPT EXECUTION.

CAN PROMPTLY DESPATCH ON THE PROMISED DATE.

TRY ONCE AND BE CONVINCED

*Can be undertaken at*
*Cheap and moderate charges.*